
మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మిగిలింది ఒక్కరే..

- హస్తం గూటికి నలుగురు జెడ్పీచైర్మన్లు..
- బీఆర్ఎస్‌ను వీడుతున్న ముఖ్యనేతలు
- సొంత గడ్డపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్..
- రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా అడుగులు



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెంచారు. సొంత జిల్లా కావడంతో అన్ని నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు పావులు కదుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 14ఎమ్మెల్యేలను గెలిపించి తనకు మరింత బలం చేకూర్చాలని చెబుతూ వచ్చారు. చెప్పినట్లుగానే 12స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తన సత్తాచాటారు రేవంత్‌రెడ్డి. ఇక రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఐదు జెడ్పీ చైర్మన్లకుగానూ ఇప్పటికే ముగ్గురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా బుధవారం మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో పార్టీకి మరింత కలిసిరానున్నది.

**ఎంపీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా..**

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కొండారెడ్డిపల్లి సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామం. రాష్ట్రంలోఅధికారం ఏర్పాటుకు ముందు నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అత్యున్నత పదవి టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డిని అధిష్టానం నియమించడంతో ఇక వెనుతిరిగి చూడలేదు. ఒక్కో అడుగు ముందుకేస్తూ, అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో అధికారం తీసుకొచ్చే వరకు అవిశ్రాంతంగా శ్రమించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పాలమూరు బిడ్డగా కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థానం పొందానని, అన్ని అసెంబ్లీ స్థానాల్లో గెలపిస్తే తన గౌరవం మరింత పెరుగుతుందంటూ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఇదే విశ్వసించిన ప్రజలు ఉమ్మడి పాలమూరులోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా చేశారు. సీఎం అయ్యాక కొడంగల్ నియోజకవర్గానికి వరాలజల్లు కురిపించారు. ఏకంగా రూ,.4600కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. దేశంలోనే పాలమూరు జిల్లాను ఆదర్శంగా మారుస్తానని పలుమార్లు సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. అయితే సొంత గడ్డపై తన పవర్ చూపించేందదుకు మరోసారి సిద్ధమయ్యారు. రెండు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు పాలమూరు కంచుకోటగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని తొలి ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని కోస్గి సభలో ప్రకటిస్తూ రేవంత్‌రెడ్డి కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలిచేలా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడి కుమారుడు మన్నెజీవన్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే బీఆర్ఎస్‌కు సంఖ్య బలం ఉన్నా నిత్యం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**హస్తం గూటికి చేరికల జోరు..**

అసెంబ్లీ ఎన్నికల కంటే ముందుగానే జోగులాంబ గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని చేరికలకు బాటలు వేశారు. ఆమెకు గద్వాల అసెంబ్లీ టికెట్ కేటాయించినా ఓడిపోయారు. ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జూపల్లి కృష్ణారావు, గుర్నాథ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, టి చంద్రశేఖర్, సీతాదయాకర్‌రెడ్డి, నారాయణపేట జెడ్పీ చైర్‌పర్సన్ వనజఆంజనేయులు గౌడ్ అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఇందులో మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కొల్లాపూర్ నుంచి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక భారీ ఎత్తున బీఆర్ఎస్‌క ఝలక్ ఇచ్చి ప్రముఖులు పార్టీలో చేరుతున్నారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మన్నెజీవన్‌రెడ్డి, ఇటీవల మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆయన కుమారుడు ఏపీ మిథున్‌రెడ్డి సైతం పార్టీలో చేరారు. మన్నె జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా టికెట్ కేటాయించగా జితేందర్‌రెడ్డికి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమించారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఐదుగురు జెడ్పీ చైర్మన్లకు ఒక నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మినహా మిగతా నలుగురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## దేశం కోసం నరేంద్రమోదీ మళ్లీ ప్రధాని కావాల్సిందే..!

- బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు,యంపీ అభ్యర్థి డికే అరుణ
- చిన్నరాజమూర్ నుండి డికే అరుణ ఎన్నికల ప్రచారం ప్రారంభం
- ఇంటి దేవుడు అంజన్నకు డికే అరుణ ప్రత్యేక పూజలు



చిన్నరాజమూర్‌లో జిల్లా నాయకులతో డికే అరుణ,పద్మజారెడ్డి

**దేవరకద్ర,మార్చి 20 ప్రభాతవార్త:** దేశం కోసం,సనాతన ధర్మం కోసం,మన సంస ృతి పరిరక్షణకోసం నరేంద్రమోది మళ్లీ ప్రధాని కావాల్సిందేనని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు,యంపీ అభ్యర్థి డికే అరుణ అన్నారు. దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం తమ ఇంటి దైవుడికి డికే అరుణ ప్రత్యేక పూజాలు చేశారు.అనంతరం తమ ఎన్నికల ప్రచారాన్ని దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి.జిల్లా పార్టీ నాయకుల అధ్వర్యలో ప్రారంభించారు.ఈ సందర్బంగా డికే అరుణ మాట్లాడారు.ఎవరెన్ని కుట్రలు చేసిన పాలమూరు ఆశిస్సులు,కేంద్రంలోని మోది ప్రభుత్వ పాలన మమ్మల్ని గెలిపిస్తుందని ఆమె ధీమా వ్యక్త పరిచారు.మహబూబ్‌నగర్ లోక్‌సభ

- మిగతా4లో..

## కళ తప్పిన క్యాంపు కార్యాలయం..

**ఎమ్మెల్యే,ప్రజల రాకపోకలు లేక బోసిపోయిన క్యాంపు ఆఫీస్**

**ఎమ్మెల్యే,ఎమ్మెల్సీని కలవాలంటే కర్నూల్ పోవాల్సిందేనా?**

**పాలకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని**

**పలువురు ప్రజలు, ప్రజా సంఘాల వారు ఆరోపణ**



**అలంపూర్ మార్చి 20 ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు కట్టించింది.ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు పరిష్కరించేందకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలన కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే వాటిని ఏర్పాటు చేసింది.నియోజకవర్గంలో ప్రజలకు పాలనపరంగా ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండాలనే కారణంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఏర్పాటుకి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఎమ్మెల్యేను ప్రజలు కలిసి వారి సమస్యలను చెప్పుకునేవారు.కానీ జోగులాంబా గద్వాల అలంపూర్ నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్యేగా విజేయుడు గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన దాఖాలాలు లేవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యేను కలిసి సమస్యలు చెప్పుకుందాం అన్న ప్రజానీకానికి ఆయన్ని కలవాలంటే కర్నూలు పట్టణంలో ఉన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి నివాసంకి వెళ్ళాలి.అక్కడ నుండి కార్యకర్తలను కలుస్తూ కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఈ తీరు మారాలని అనే చర్చ జరుగుతోంది.అయితే ఇట్టి విషయంపై బుధవారం సోషల్ మీడియా వేదికగా వాట్సప్ గ్రూపులో ఓ వార్త చక్కర్లు కొడుతుంది.కర్నూల్ పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే ఆఫీస్ ను అలంపూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కు మాకారం మార్చండి అంటూ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేకి ప్రజా సంఘాల వారు విన్నవించారు.గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి క్యాంపు కార్యాలయాన్ని కట్టిస్తే అందులో ఉండి ప్రజా పాలన కొనసాగించాల్సిన ప్రజా ప్రతినిధులు కర్నూలు పట్టణం నుండి పాలన సాగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రజలకు అందుబాటులో ఉండే అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావలని ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని ఇట్టి విషయం ఎమ్మెల్యే విజేయుడు,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

## రంగులు మారుతున్న నడిగడ్డ రాజకీయం..!

**కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ చైర్మన్ బిఎస్ కేశవ్ తో సహ 16 మంది కౌన్సిలర్లు**

**చైర్మన్ బిఎస్ కేశవ్ కు కలిసి వస్తున్న జములమ్మవ్వ సెంటిమెంట్**

**పార్టీ మారి నప్పుడుల్లా మంగళవారమే ముహూర్తం**



కాంగ్రెస్‌లో చేరిన గద్వాల్ మున్సిపల్ చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లు

**గద్వాల ప్రతినిధి మార్చి 20 ప్రభాతవార్త:** గద్వాల మున్సిపల్ చైర్మన్ కు జములమ్మవ్వకు సెంటిమెంట్ కలిసి వస్తుంది. ఆయన పార్టీ మారినప్పుడల్లా మంగళవారం ముహూర్తం పెట్టుకొంటున్నారు. జములమ్మవ్వ, మంగళవారం ముహూర్తం ఆయనకు రాజకీయంగా కలిసి వస్తుంది. మాజీ మంత్రి డీకే సమర సింహారెడ్డి వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకున్న కేశవ్, అక్కడి నుండి మాజీ డీకే భరతసింహ రెడ్డి వద్ద చేరిపోయారు. అక్కడి నుండి ఆయన రాజకీయ ప్రస్థానం ఉపందుకున్నది. మాజీ మంత్రి డీకే అరుణ 2004 లో ఎమ్మెల్యే కాగానే కేశవ్ డీకే బంగ్లాలో బలమైన నాయకునిగా ఏడుగురు వచ్చారు. ఆమె మంత్రి కాగానే కేశవ్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యత లు చేపట్టారు. అప్పటి నుండి 2014 వరకు పవర్ ఫుల్ నేత గా బంగ్లా లో చక్రం తిప్పారు. 2014 లో అక్కడ విభేధించి బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్‌లో కూడా గ్రంథాలయ జిల్లా చైర్మన్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా, అధికారం చేపట్టారు. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్నారు. ఈ పదవి ఇంకా ఒక సంవత్సరంల ఉంది. 2025 లో కూడా మున్సిపల్ చైర్మన్‌గా పదవి హామి కాంగ్రెస్ నాయకులతో ఒప్పందం చేసుకుని మంత్రి జూపల్లి, జడ్పిచైర్‌పర్సన్ సరిత సమక్షంలో పుర చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లు చేరినట్లు ప్రచారం జరుగుతుంది. గద్వాల పురచైర్మన్ కేశవ్ గత కొంతకాలంగా భారాస పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్దం అవుతున్నారనే అంశం పలుమార్లు చర్చకు వచ్చినా ఆయన భారాసను వీడేది లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు సైతం ఆయన రాజకీయ కదలికలు కంట కనిపెడుతూ వస్తున్నారు. బీఆర్ఎస్‌కు ఎలా, ఎప్పుడు రాజీనామా చేయాలనే సమయం కోసం చైర్మన్ ఎదురు చూసినట్లు ఆయన అనుచరులు అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చిన అవకాశంగా మారాయి. ఎవరికి ఏ అనుమానం రాకుండా తన పని తాను చేసుకునిపోయారు. వేగంగా పావులు కదిపి తనతో పాటు 16 మంది కౌన్సిలర్ల వెంట తీసుకుని కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాజకీయంగా నిలదొక్కుకోవడానికి పార్టీ మారడం మినహా మరో అవకాశం లేదని గత రెండు, మూడు రోజులుగా తన సన్నిహితులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. కౌన్సిల్లో బిఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. స్థానిక సంస్థల శాసన మండలికి స్థానానికి ఈ నెల 28న ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కౌన్సిలర్లు ఓటు వేయాల్సి ఉంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు మున్సిపాలిటీలో ముసలం పుట్టించి భారాస కౌన్సిలర్లను కాంగ్రెస్ వైపు మొగ్గ చూపే విధంగా పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గద్వాల పురపాలక సంఘంలో భారాసకు 19 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లు, భాజపా నుంచి ఒకరు ఎంఐఎం కౌన్సిలర్ భారాసాకు మద్దతు ఇస్తున్నారు. మొత్తం 24 మంది కౌన్సిలర్ల బలం ఉంది. కానీ ఇటీవల నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపడానికి సిద్దంగా ఉండటంతో పాటు, మరి కొంతమంది తమ వెంట తీసుకోని రావడానికి ప్రణాళికలు రచించారు. దీంతో కౌన్సిల్లో భారాస బలం తగ్గడానికి అవకాశం ఉందనే భయంతో జరుగుతున్న పరిణామాలు చైర్మన్ను అభద్రతా భావంలోకి నెట్టివేశాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## భూ సమస్య పరిష్కరించాలని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం..

**తాసిల్దార్ ఆఫీస్‌లో పెట్రోల్ పొసుకొని ఆత్మహత్యాయత్నం : వారించిన కార్యాలయ సిబ్బంది**



ఆత్మహత్యాయ త్నానకి ప్రయత్నిస్తున్న దృశ్యం

**అయిజ మార్చి 20 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన రంగు లక్ష్మీదేవి,సుభద్రమ్మ,రోహిణి,రామేశ్వరమ్మ,గోవిందమ్మలు తాము ఆరు సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమ భూ సమస్య పరష్కరించడం లేదని ఆగ్రహం చెందారు.బుధవారం తహసిల్దార్ కార్యాలయం చేరుకున్న వారు తమ భూమి సర్వే నెంబర్ 139 లో ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున 1970లో ప్రభుత్వం తమకు ఇచ్చిందన్నారు.చాలాకాలంగా సాగు చేశామని తెలిపారు.ఆ భూమి తనదేనని అందుకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించామని,కోర్టు కూడా భూమి తమ దేనని నిరాకరించిందని చెప్పారు.ప్రస్తుతం తమ భూమికి సంబంధించి సర్వే రిపోర్ట్ కావాలని తహసిల్దార్ జ్యోతిని అడిగారు.తాను కొత్తగా బదిలిపై వచ్చానని తహసిల్దార్ జ్యోతి వారికి చెప్పారు.దీంతో ఆగ్రహానికి గురైన వారు ఆరు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరిగామని తమ భర్తలు ఐదుగురు చనిపోయారని తమ పిల్లలు దిక్కులేని వారయ్యారని ఆవేదన చెందారు.వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ ఓపెన్ చేసి ఒకరిపై ఒకరు పోసుకొని ఆత్మహత్యాయ త్నానకి ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న కార్యాలయం సిబ్బంది వారిని వారించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ విషయమై తహసిల్దార్ జ్యోతిని సంప్రదించగా మహిళలు పెట్రోల్ తనపై పోసారని పోలీసులకు తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు.

## స్వార్థ ప్రయోజనాలకు తావివ్వలే..!

- నీతి, నిజాయితీగా పార్టీకోసం కృషి చేశా
- డికె అరుణవి స్వార్థ రాజకీయాలు
- మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎంపి అని నేను చెబితే తప్ప చాలా మందికి తెలుస్తలేదు..
- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి
- గతంలో వివక్షకు గురైన మహబూబ్‌నగర్:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- హన్వాడ మండలం నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే యెన్నం, ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాపాలన స్ఫూర్తిగా కొనసాగుతున్న పథకాల అమలే కాంగ్రెస్ పార్టీ గెలుపు పునాదులవుతాయని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో చేరికల కమిటి కన్వీనర్ సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, కో కన్వీనర్ మహ్మద్ సిరాజ్ ఖాద్రి ఆధ్వర్యంలో, హన్వాడ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాజా, మాజీసర్పంచ్‌లు, ఏఐసిసి కార్యకర్తలు, తాజా, మాజీ సర్పంచ్‌లు, ఏఐసిసి కార్యదర్శి, మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రస్తుత పార్లమెంట్ సభ్యులని తాము చెబితే కానీ ప్రజలకు తెలియదని ఆయన పేర్కొన్నారు. రాజకీయ స్వలాభం కోసం విలువలను తాకట్టు పెట్టి ఎన్నో పార్టీలను మార్చుకుంటూ విలువలను వివేకాన్ని తాకట్టు పెట్టిన మరో బిజెపి అభ్యర్థి నమ్మకద్రోహి డికె అరుణ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు డికె అరుణ అభ్యర్థిత్వాన్ని అంగీకరించలేని పరిస్థితులలో ఓటమి భయం చెంది కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేస్తూ నైతిక ఓటమిని ఒప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయ నిబద్ధత, క్రమశిక్షణ, విశ్వసనీయత, విలువల దారి తప్పి పాలమూరు ప్రజలను ఎప్పటినుండో మోసం చేస్తూ మళ్ళీ మరో మోసానికి తెరలేపి మొసలి కన్నీరుతో ప్రజల్ని మోసం చేసేందుకు ఆమె వస్తుందని చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. డికె అరుణకు కుటుంబ ఎదుగుదల స్వార్థ ప్రయోజనాలు తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్టవు, గిట్టవని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజాభివృద్ధి కోసం ఆమె త్యాగాలు చేయరని సిద్ధాంతాలను గాలికి వదిలేసి నీతిమాలిన రాజకీయాలను చేస్తూ నిస్సిగ్గుగా గుర్తించిన పార్టీకి గంతలు కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో చీకటి ఒప్పందాలతో బిఆర్ఎస్ అభ్యర్థి స్వయాన అల్లుడికి అందలమెక్కించిన డికె అరున చరిత్ర హీనురాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నీతితో, నిజాయితీతో నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజలు అభివృద్ధి కోసం సామాన్య నాయకుడిగా జీవిత ప్రస్థానం ప్రారంభించిన నాటినుండి ఏనాడూ స్వార్థ ప్రయోజనాలకు తావివ్వకుండా పార్టీకి కోసం, ప్రజల కోసం, కార్యకర్తల కోసం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగే ప్రజా పాలనకు అండగా నిలబడి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

**మోడి కనిపించేది టివిలో మాత్రమే..**


**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

గతంలో వివక్షకు గురైన మహబూబ్‌నగర్‌ను ఇకనైనా అభివృద్ధి చేసుకుందామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిజెపితో మాత్రమే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్ అసలు పోటీ ఇవ్వదని, ప్రజల అవసరాలు గుర్తించి, పేదల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి

- మిగతా4లో..

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలి...

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



**వనపర్తి టౌన్ మార్చి 20 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు,వాణిజ్య పన్నులు,అబ్కారీ,ఆదాయ పన్నులు,ఇంటలిజెన్స్,బ్యాంకు శాఖల అధికారులతో ఎన్ఫోర్స్ మెంట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల్లో ప్రలోభాలకు అరికట్టేందుకు ఒక్కోశాఖ పరంగా చేయాల్సిన పనులు,వివిధ శాఖల మధ్య సమన్వయం పై దిశా నిర్ధేశం చేశారు.అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు పసికట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రలోభాలకు పాల్పడే వారిపై కేసులు బుక్ చేసేవిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. పార్లమెంటు ఎన్నికల షడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా మద్యం,నగదు,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు.బెల్టు షాపులు,సారా దుకాణాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు.సరిహద్దు ప్రాంతాలోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎఫ్ఎస్టీ,ఎస్ఎస్టీ,వీఎస్టీ తదితర అన్ని టీములు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని చెప్పారు.తప్పుడు సమాచారాన్ని,ఫెక్

- మిగతా4లో..

## చిన్నరాజమూర్‌లో ప్రశాంత్‌రెడ్డికి సన్మానం..



**దేవరకద్ర,మార్చి 20 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధ వారం దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్ రెడ్డిని ఆలయ అర్చకులు ఘనంగా సన్మానిం చారు.బిజేపి జాతీ య ఉపాధ్యక్షురాలు,యంపీ అభ్యర్థి డికే అరుణ తమ ఇంటి దేవుడు చిన్నరా జమూర్ శ్రీ ఆంజనేయస్వా మి వారిని ప్రత్యేక పూజలు చేసి తమ ఎన్నికల ప్రచారా న్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులతో హాజరైన ప్రశాంత్‌రెడ్డిని అలయ అర్చకులు సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజే శారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకుడు దేవన్నసాగర్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు నారాయణరెడ్డి,నాగి రెడ్డి,అమరేందర్‌రెడ్డి, రాచాల రాజు.రాజు,చంటి,దొడ్లశ్రీని వాస్‌రెడ్డి,నట్టలికృష్ణయ్య,వాకిలిఅంజనే యులు,అంజి,వీరేశ్, సత్యనారా యణ,కేపీఆర్ యూత్‌అధ్యక్షుడు రాజు,పార్టీ నాయకులు,కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీ చైర్‌పర్సన్ ను కలిసిన చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లు

**గద్వాల ప్రతినిధి మార్చి 20 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరితను బుధవారం కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, కౌన్సిలర్లు మ ర్యాదపూర్వకంగా కలిశారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీలో మంత్రి సమక్షంలో కండువా కప్పుకొన్న చైర్మన్, కౌన్సిలర్ లు బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , గద్వాల్ నియో జకవర్గ అసెంబ్లీ ఇంచార్జి సరి త తిరుపతయ్యను కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ సరిత మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా సమన్వయంతో ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అనే భేదా భిప్రాయం లేకుండా కాంగ్రెస్ పార్టీ అందర్ని ఒకే విధంగా చూస్తుందని అన్నారు. పార్టీ కోసం అంద రి కష్టపడాలని తెలిపారు. ఈ నెల 28 జరిగే ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో చురుకుగా పనిచేసి మన అభ్యర్థులను గెలిపించుకుందామని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కోటేష్, శ్రీనివాస్, శ్వేత, ప్రియాంక, శ్రీమాన్నారాయణ, సింగిరెడ్డి అనితరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరహరి గౌడ్, నాగులు యాదవ్, సుదర్శన్ , కృష్ణ తదితరులు ఉన్నారు.



## నాయి బ్రహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఆత్మకూర్,మార్చి 20,ప్రభాతవార్త :** మున్సిపాలిటీ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మసీదులో నాయిబ్రహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో రంజాన్‌పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా నాయిబ్రహ్మణ సేవాసమితి నాయకులు మాట్లాడు తూ కులమతాలకతీతంగా హిందూ ముస్లిం తేడా లేకుండా పండుగల జరుపుకోవాలని భారతదేశ సంప్రదాయంగా వారు పేర్కొంటూ ముస్లిం సోదరులకు ప్రత్యేక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లుగా వారు పేర్కొన్నారు.మజీద్ అలం ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనం తరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న పట్టణ ప్రముఖులకు నాయి బ్రహ్మణ సేవా సమితి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాయి బ్రహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం పట్ల పట్టణంలో పలువురు ప్రశంసలు కురిపించారు.

## బిజేపీలో చేరిన ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి

**ఊర్కొండ, మార్చి 20 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ముఖ్య అనుచరుడు, నా గర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరా టే అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి బుధవా రం తన అనుచరులతో జాతీ య బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జాతీ య ఉపాధ్యక్షురాలు డీకే అరు ణ సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తన వంతు కృషిచేస్తానన్నారు.ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయు లు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు తదితరలు ఉన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి:తహసిల్దార్ శ్రీకాంత్

**ఉప్పునుంతల,మార్చి 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కును సహా యక పోలింగ్ కేంద్రాల లో వినియోగించుకోవచ్చని తహ సిల్దార్ శ్రీకాంత్ అన్నారు. అ చ్చంపేట ఆర్డీఓ ఆదేశాల మేర కు బుధవారం మండలంలో గుర్తించిన 12 సహాయక పో లింగ్ కేంద్రాల ఓటర్ల జాబితా ను ఆయా గ్రామాల బిఎల్‌ఓల కు అందజేసినట్లు ఆయన చె ప్పారు.మండల పరిధిలోని సి బితాండ,సూర్యనాయక్ తం డా,తిప్పాపూర్ తాండ,ఈరట్వాన్‌పల్లి,పిరట్వాన్‌పల్లితండా,గుట్టమీదతండా,గట్టుకాడిపల్లి, రంగంపే ట,కొత్తరామ్‌నగర్, కంసానిపల్లితండాలను సహాయపోలింగ్‌కేంద్రాలుగా గుర్తించినట్లు ఆయన వెల్ల డించారు.ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 3830 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. సహాయక పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు తప్పవు

### ఉప్పునుంతల ఎస్సై లెనిన్

**ఉప్పునుంతల,మార్చి 20 ప్రభాతవార్త :** అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఉప్పునుంతల ఎస్సై లెనిన్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలుల్లో భాగంగా హైదరా బాద్ శ్రీశైలం ప్రధాన రహదా రి పరిధిలోని లత్తిపూర్ స్టేజీ వద్ద బుధవారం తనిఖీలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వివాహాలు, వైద్య ఖర్చుల కోసం హైదరా బాద్ వెళ్లే వాహనదారులు తమ వద్ద 50 వేల రూపాయ ల నగదు మించి ఉన్నట్లయితే వాటికి తగిన ఆధారాలు, రసీదులు తమ వద్ద ఉంచుకోవాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లత్తిపూర్ స్టేజీ వద్ద ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజల తనిఖీలలో పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీలలో ఎస్సై లెనిన్‌తో పాటు పోలీసులు పాల్గొన్నారు.




# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి:కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మార్చి 20 ప్రభాతవార్త:** సాధారణ లోక్‌సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అందరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో నాగర్‌కర్నూల్ సాధారణ లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని మే 13న పోలింగు, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓటరు జాబితా ప్రకారం 243353 మంది పురుషులు, 251573 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు మొత్తం 494945 మంది ఓటర్లు ఓటరు జాబితాలో ఉన్నారని తెలిపారు. 97 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, 85 సంవత్సరాల వయస్సు పై బడిన వారికి మాత్రమే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు గద్వాల నియోజకవర్గంలో 303, అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గద్వాలలో 161 అలంపూరులో 146 ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎస్ఎస్‌టి, విఎస్‌టి , ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసే అక్రమంగా నగదు మద్యం రవాణా చేయకుండా అరికట్టడం జరుగుతుందన్నారు. సరిహద్దు ప్రాంతాలలో అక్రమాలు జరగకుండా నివారించేందుకు గద్వాలలో మూడు చెక్‌పోస్టులు , అలంపూర్‌లో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడే వారిపై సి విజిల్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని వచ్చిన ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఐదు ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. అన్ని పోలింగు కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, వివిప్యాడ్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఫామ్ 6 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా కూడా పెద్ద ఎత్తున ఓటరు నమోదు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో డూప్లికేట్ ఓటర్లను గుర్తించి దాదాపుగా తొలగించడం జరిగిందని తెలియజేశారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని సౌకార్యలు కల్పించడం జరుగుతుందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రావాలన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మొహ్మద్ అరిఫుద్దీన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



విలేకరులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

# విద్యార్థుల ప్రతిభకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్..

**ఆత్మకూర్,మార్చి 20,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన ప్రదర్శనలకు గాను ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లభించింది పాఠశాల ప్రారంభించి 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గడిచిన రెండు రోజులుగా ఏర్పాటు చేసినటువంటి బుక్స్ ఆఫ్ ఎక్స్పో కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పండెంట్ శ్రీధర్ గౌడ్ ప్రిన్సిపల్ అండ్ సి శ్రీధర్ గౌడ్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలోని అత్యధిక ఫలితాలు సాధిస్తూ విజయాత్ర కొనసాగిస్తున్న ఎన్విరామన్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్య శక్తిని వెలికి తీసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టడం విశేషంగా వారు చెప్పారు.గడిచిన రెండు రోజులుగా ఏర్పాటు చేసినటువంటి టెక్స్ట్ బుక్స్ ఆఫ్ ఎక్స్పో కార్యక్రమంలో ఒకేసారి 650 ప్రదర్శనలు చేసి విద్యార్థిని విద్యార్థులు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డుకు ఎంపిక కావడం సంతోషదగ్గ విషయమని వారు తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి వివిధ నమూనాలను పాఠశాలలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎం.వి.రామన్ పాఠశాల ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ కావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆనంద వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వండర్ రికార్డు ఇండియా కోఆర్డినేటర్ నరేందర్ గౌడ్ చేతులమీదుగా పాఠశాల యాజమాన్యానికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకరిషంచాయి.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**విద్యార్థుల ప్రతిభకు పలువురి ప్రశంసలు..**



ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ కు నమూనాలను వివరిస్తున్న పాఠశాల యాజమాన్యం



ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ శంషా పత్రాన్ని అందుకుంటున్న పాఠశాల యాజమాన్యం

# విద్యార్థులకు జ్ఞాన సంపద అందించాలి: ఎస్సై

**వీపనగండ్ల,మార్చి 20,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని డాఫోడిల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన విద్యా సంవత్సరం క్యాలెండర్ ను స్థానిక ఎస్సై నందికర్ నాయుడు బుధవారం ఆవిష్కరించారు.ఈ సం దర్భంగా ఎస్సై నందికర్ నాయుడు మాట్లాడుతూ.ఎండాకాలంలో విద్యార్థులకు జ్ఞాన సంపదను తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఎండ తీవ్రత పెరుగుతుండడంతో విద్యార్థులు స్కూల్ నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా బయటకు వెళ్ళకూడదని సూచించారు.వడదెబ్బకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ఎండాకాలంలో నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వేసవి సెలవుల సమయంలో విద్యార్థులకు ఆటలు పాటలు డాన్సులు వంటి సాంస్కృతి కార్యక్రమాలను నేర్పించడం అలవాటు చేయాలన్నారు.ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు జ్ఞాన సంపదను పెంపొందించుటకు ప్రత్యేక శ్రద్ధ కనబడుచాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి రాముడు ఉపాధ్యాయులు లక్ష్మి,కళ్యాణి,రాజేశ్వరి,మాసుంబి,మౌనిక,పార్వతి తల్లిదండ్రులు నాగరాజు,సత్యనారాయణ,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతన విద్యాకాలంలను ఆవిష్కరిస్తున్న ఎస్సై నందికర్ నాయుడు

# పుల్గర్ జెర్లలో తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలి..

**వీపనగండ్ల,మార్చి 20,ప్రభాతవార్త :** మండలంలోని పుల్గర్ జర్ల గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ యువ కులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రకు బుధవారం నాడు వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సమీపంలో ఇచ్చారు.ఈ సందర్భంగా పుల్కర్జర్ల యువకులు నరసింహ విజయ్ జగదీష్ మాట్లాడుతూ గ్రా మంలో రెండు వారాల నుండి త్రాగునీటి సమస్య ఏర్పడిందని రాబోవు ఎండాకాలంలో ఈ సమస్య జటిలమయ్యే పరిస్థితి ఉందని వారు ఈ సందర్భంగా తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు ఆ గ్రామానికి వస్తుందని అయితే గోపాల్దిన్నె రిజర్వాయర్లో నీళ్లు తక్కువ పడుతుండే కొద్ది సమీపంలో ఉండే పుల్గర్ జర్ల గ్రామానికి త్రాగునీటి సమస్య ఏర్పడుతుందని వారు అన్నారు.ఈ విషయాన్ని మిషన్ భగీరథ అధికారులకు ఈఈ కి ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు ప్రధానంగా ఎస్సీ కాలానికి ఈ సమస్య ఏర్పడిందని వారు తెలిపారు.గతంలో రోజు ఉదయం సాయంత్రం వచ్చేటివి అన్ని ఇప్పుడు అంతంత మాత్రమే వస్తున్నాయని వారు తెలిపారు.ఈ సమస్య వేసవికాలంలో రాకుండా చూడాలని గ్రామాలలో ఉన్న బోర్లు గాని బావులు గాని శుద్ధి చేసి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలని వారు ఈ సందర్భంగా అధికారులను కోరారు.



పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం ఇస్తున్న గ్రామ యువకులు

# జొన్న రైతుల బాధలు పట్టించుకోని ప్రభుత్వం:ఎమ్మెల్యే విజేయుడు

**అలంపూర్ మార్చి 20 ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభు త్వం కనీసం సహకారం కూడా అందించలేని దారుణ స్థితిలో ఉందని అసలే ఈ ఏడాది సరైన వర్షా లు లేక పంటలు అంతంత మాత్రాంగానే పండాయని దీంతో జొన్న రైతులు ఎన్నో అవస్థలు పడి పంట పండిస్తే కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం చేలుత్తేసి రైతుల నడ్డి విరుస్తుందని ఎమ్మెల్యే విజే యుడు మండిపడ్డారు.గతంలో కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించింది.2020లో 2023లో ప్రభుత్వం తరపున జొన్నలు కొనుగో లు చేసిందని ఈ కొనుగోలు కేంద్రాల వల్ల రైతులకు ట్రాన్స్ ఫోర్ట్ కష్టాలు తప్పి,పండించిన ధాన్యాన్ని ఎలాంటి రిస్క్ లేకుండా కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత కేసిఆర్ ప్రభు త్వానికి దక్కిందన్నారు.అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్,మనోపాడ్,ఉండవెల్లి, రాజో లి,వడ్డేపల్లి,ఐజ,ఇటిక్యాల మండలాలు రైతులకు అందుబాటులో ఈ కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతుల కష్టాలు తగిన గిట్టుబాటు ధర ఇచ్చి వారికి న్యాయం చేయటం జరిగిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మంత్రులు హామీలను తుంగంలో తొక్కడమే కాదు,రైతులను విస్మరించి పదవి మత్తులో ఉన్నారని మండిపడ్డారు.జొన్నల కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టకపోవటంతో మార్కెట్‌లో దళారులు ఎక్కువయ్యారని తెలిపారు.అప్పులు చేసి జొన్నలు పండిం చిన రైతులు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక,తక్కువ ధరకే వ్యాపారస్తులకు అమ్మేసుకుంటుందన్నారు.అయిన అధికార పార్టీ నాయకలు నేటి వరకు ఆ ధ్యాస లేకుండా ఉండటం చూస్తే వీళ్లకు రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు.పంటలు పండించేందుకు సాగు నీరు ఇచ్చి,పండిన పంటను కొనుగోలు చేసి నిత్యం రైతుల వెంట నడిచింది కేవలం కేసిఆర్ మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కు రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి లేదంటే రైతుల తరపున నిలిచి ధాన్యం కొనుగోలు చేసేవరకు పోరాటం చేస్తాం.



## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన వడ్డేపల్లి శ్రీనివాసులు

**అలంపూర్ మార్చి 20 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ సీనియర్ నేత వడ్డేపల్లి శ్రీనివాసులు,ప్రస్తుత వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్ గౌడ్ తో కలిసి రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు.బుధవారం కొల్లాపూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.మంత్రిని కలిసిన వారిలో వడ్డేపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ అజయ్ కుమార్,మానవపాడు మండలం అమరవాయి,చెన్నిపాడు గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు రోశన్న,స్వాములు వడ్డేపల్లి శ్రీనివాసులు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వడ్డేపల్లి శ్రీనివాసులు

## ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన ఉప్పల ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు



**కల్వకుర్తి, మార్చి 20 ప్రభాతవార్త:**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను తలకొండపల్లి జెడ్పీటీసీ, ఉప్ప ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ బు ధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వం గా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో రానున్న పార్లమెంట్ ఎన్నికల విషయమై చర్చించినట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి డీఎన్ఆర్ ఆర్థికసాయం



**ఊర్కొండ, మార్చి 20 ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం ముచ్చ ర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మయ్య అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నా యకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం గ్రామ మాజీ సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నికిల్‌రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాడుయాదవ్, నాయకులు జంగయ్య, దార చెన్నయ్య, నారాయణ, శాంతయ్య, ఆంజనేయులు, నాగయ్య తదితరులు ఉన్నారు.

## బిజేపి మండల అధ్యక్షుడికి సన్మానం

**దేవరకద్ర,మార్చి 20 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం బిజే పి పార్టీ మండల అధ్యక్షు డు కృష్ణంరాజు ను ఘనంగా సన్మా నిం చారు.కృష్ణంరాజు మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి ఇంటి వద్ద ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కృ ష్ణంరాజును కొండ ప్రశాంత్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నా యకుడు దేవన్నసాగర్,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణం రాజు, నాయకులు నారాయణరెడ్డి,నాగిరెడ్డి,అమరేందర్‌రెడ్డి, రాచాల రాజు. రాజు,చంటి,దొడ్ల శ్రీనివాస్‌రెడ్డి,నట్టలి కృష్ణయ్య, వాకిలి అంజనేయులు,అంజి,వీరేశ్,సత్యనారాయణ,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 24 గంటల కరెంటు సరఫరా చేయాలి..

**విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చర్యలు తప్పవు:విద్యుత్ ఎస్ఈ లీలావతి**



**ఉప్పునుంతల,మార్చి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంపై 24 గంటల కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్త తీసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా అధికారి లీలావతి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల సబ్‌స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు బిల్లులు అడగకూడదని, తెల్లరేషన్‌కార్డు లేనివారి వద్ద నుంచి తప్పనిసరిగా బిల్లు వసూలు చేయాలని క్యాటగిరి 2 కలిగిన వారి వద్ద బిల్లులు వసూలు చేయాలని, అదేవిధంగా వ్యవసాయ కనెక్షన్ బిల్లులు యధావిధిగా వసూలు చేయాలని ఆమె సిబ్బందికి వివరించారు. విద్యుత్ జిల్లా అధికారి లీలావతితో పాటు ఏడీఈ రామేశ్వరరావు, ఎఇ అమర్‌సింగ్, లైన్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, కృపయ, లైన్‌మెన్ శ్రీనివాసులు, జెఎల్ఎం బాలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ మాదిగలకే ఇవ్వాలి



**అలంపూర్ మార్చి 20 ప్రభాతవార్త:** నాగంకర్నూల్ పార్లమెంటరీ పరిధిలోని ఎంపీ టికెట్‌ను అధిక శాతం మెజార్టీ ప్రజలు ఉన్న మాదిగలకే ఎంపీ టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండు చేశారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జల్లాపూర్ శ్రీను మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంటులో ఎక్కువ జనాభా మాదిగలు ఉన్నారని మాదిగ జాతిని కాదని వేరే సామాజికానికి ఎంపీ టికెట్ ఇస్తే భారీ ఓటమి చవిచూసే ఆస్కారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, వెంకట్రాముడు, శేఖర్, చిన్న గడ్డన్న, మైనార్టీ నాయకులు మాలిక్ భాష, బుచ్చన్న పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీలో చైర్మన్ పర్యటన..

**- వార్డు విజిట్ చేసిన ఆనంద్‌గౌడ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ బుధవారం పర్యటించారు. ఈ మేరకు కాలనీ మొత్తం కలియతిరిగారు. కాలనీవాసులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అప్పటికప్పుడే మున్సిపల్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వివరించారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని చెప్పారు. వార్డు విజిట్ కార్యాక్రమంలో నిత్యం వార్డుల్లో పర్యటించి సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించేందుకే పర్యటన చేపట్టినట్లు ఆనంద్‌గౌడ్ తెలిపారు. వార్డులో సమస్యలుంటే నేరుగా కార్యాలయానికి చేరుకొని ఫిర్యాదు చేయాలని కోరారు. అంతకముందు హనుమాన్ ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కౌన్సిలర్ రోజావెంకటేశ్, గంజి వెంకట్రాములు, కాలనీవాసులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం



**కల్వకుర్తి, మార్చి 20 ప్రభాతవార్త:** ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కల్వకుర్తి అధ్యక్షతన ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ ప్రతినిధులతో ఆర్డీఓ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మూడు ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి సంబంధించిన సూచనలు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు ఏప్రిల్ 15 నాటికి ఓటు హక్కు కోసం ఫాం 6 ధరఖాస్తు చేసుకున్న వారికి అందరికి 2024 నాటికి ఓటు హక్కు కల్పించాలన్నారు. 2024 ఎన్నికలకు సంబంధించి హోమ్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా సీనియర్ సిటిజన్ ఓటర్స్ వయస్సును 80 సంవత్సరాల నుంచి 85 సం॥లు నిండిన వారికి ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని కల్పిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో 85 సం॥లు నిండిన ఓటర్లు, పీడబ్ల్యూడీ ఓటర్స్ ఫామ్ 12 డీలో వారు ధరఖాస్తు పెట్టుకోవాల్సి ఉంటుందన్నారు.కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## జిల్లా పోలీస్ వాహనాల ఇన్‌స్పెక్షన్...

**- పోలీస్ డ్రైవర్లకు దిశా నిర్ధేశం చేసిన జిల్లా ఎస్పీ**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న పోలీస్ వాహనాలకు నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయ ఆవరణలో వాహనాల కండిషన్ తీరుపై వాహనాలను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరిశీలించారు. బుధవారం జిల్లా పోలీస్ వాహనాలను ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిలిపి వాటి కండిషన్ మరియు వాడకం ఏ విధంగా ఉండాలో డ్రైవర్లకు దిశా నిర్ధేశం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాహనాలను సరిగ్గా చెక్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అడిషన ల్ ఎస్పీ భరత్, డీఎస్పీ ఎఆర్ నరసింహ చారి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు, జగన్, గౌస్‌పాష తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా...

**- కాంగ్రెస్ యువనేత కాయితీ ఆశాదీప్‌రెడ్డి**



**కల్వకుర్తిటౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ యువనేత కాయితీ ఆశాదీప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటిలో వ్యాపార షాప్‌ల చెత్త సేకరణకు డబ్బాల కొరకు రూ.80వేల రూ॥ల చెక్కును మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆశాదీప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. కల్వకుర్తిని స్వచ్ఛ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలరు సైదులు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


## నూతన కమిటి ఎన్నిక..



**మాగనూరు,మార్చి 20 ప్రభాతవార్త :** మాగనూరు, కృష్ణ మండలాల ఆర్ఎంపి, పిఎంపి వైద్య విజ్ఞాన సదస్సు నూతన ఉమ్మడి మండలాల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటికి అధ్యక్షులుగా డా. సురేష్, మాగనూరు ఉప అధ్యక్షులుగా రామకృష్ణ, కార్యదర్శిగా తాయప్ప, వర్కూర్ ను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ పల్లెటూరులో ఏ రోగము వచ్చి అందుబాటులో ఉండేది గ్రామీణ వైద్యుడు కాబట్టి మన సేవ పేదవానికి అత్యవసరము కాబట్టి ప్రతి ఆర్ఎంపి, పిఎంపి మిత్రునికి అందు బాటులో ఉంటూ వాళ్ల సమస్య పరిష్కరించే దిశగా పని చేస్తూ ఉంటానని మీ ద్వారా హామీని ఇస్తున్నానని తెలిపారు. గ్రామీణ వైద్యులు తప్పకుండా ప్రజలకు ప్రత్యేక చికిత్స చేయడానికి ముందుండాలని వారి ప్రాణాలతో చెలగాటాలు ఆడకుండా మంచి వైద్యాన్ని అందించే దిశగా ఆలో చించాలని ప్రతి ఒక్కరు కూడా ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని తమవంతు బాధ్యతను నిర్వహించాలని అందరికి అందుబాటులో ఉండి తప్పకుండా వైద్యం ప్రజలకు అందేలా ప్రయత్ని స్తానని అధ్యక్షులు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో రెండు మండలాల ఆర్ఎంపిలు, పిఎంపిలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి శ్రీలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..

**ఉప్పునుంతల, మార్చి 20 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ఉత్సవ కమిటి ఛైర్మన్ మాధవరం రాజల్‌రావు, ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. 22న శుక్రవారం స్వామివారికి అభిషేకం పూజల అనంతరం అధ్యయనోత్సవ కార్యక్రమం, అంకురార్పణ కార్యక్రమం, 23న హోమం, మహా పూర్ణాహుతి, ఉదయం 10.30 గం.ల నుంచి 11.30 గం.ల వరకు ధ్వజారోహణం, తీర్థప్రసాద వితరణ, రాత్రి భేరిపూజ, హంస వాహనసేవ, ధ్వజారోహణ సేవల అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. 24న ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు నిత్య హోమములు, బలిహరణం, గరుడ వాహనసేవ, మోహిని సేవ, భూతేశ్వరి మాతపూజ, ఉదయం 11 గం.లకు ఎదుర్కోలు, మధ్యాహ్నం స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, అనురాధ దంపతులు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతారని స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం నిత్యాన్న సత్రం నుంచి ఛైర్మన్ కందూర్ సుధాకర్, ఈఓ శ్రీనివాసరావు, పాలక మండలి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. సాయంత్రం ఆర్‌జె ఈవెంట్స్ హైదరాబాద్ వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 25న ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు నిత్య హోమాలు, బలిహరణం,తీర్థ ప్రసాద వితరణలు, రాత్రి గజవాహన సేవ, రథోత్సవం, రాత్రి 8 గం.లు ఆర్‌జె ఈవెంట్స్ వారిచే డ్యాన్స్, సాంగ్స్, మిమిక్రీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 26న ఉదయం 8 గం.ల నుంచి 12 గం.లవరకు నిత్యహోమాలు, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణలు, రాత్రి 7 గం.లకు కోలాట పోటీలు, రాత్రి 8 గం.లకు శ్రీ సద్గురు భక్తబృందం నాట్య కళామండలి కంసాన్‌పల్లి వారిచే బాలనాగమ్మ నాటక ప్రదర్శన, 27న ఉదయం 10 గం.లకు హోమం, బలిహరణం, శేషవాహన సవే, చక్రతీర్థం (నాగవెల్లి), మధ్యాహ్నం 12 గం.ల నుంచి ట్రాక్టర్ రివర్స్ పోటీలు, 3 గం.లకు బైక్ రివర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 28న మధ్యాహ్నం 3 గం.లకు అంతరాష్ట్ర వృషభరాజుల బండలాగుడు పోటీలు, బండలాగుడు పోటీలను తిలకించేందుకు వచ్చిన వారికి మండలలోని లత్తిపూర్ గ్రామానికి ఎద్దుల నరేష్ యాదవ్ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వృషభరాజుల పోటీలను గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.50 వేలు గంగుల నరసింహారెడ్డి, ద్వితీయ బహుమతిని రూ. 40 వేలు కొత్త మధుసూదన్‌రావు, తృతీయ బహుమతి రూ. 30 వేలు జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి ప్రకటించనున్నట్లు వారు వెల్లడించారు. అదేవిధంగా కోలాట పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బృందానికి 15 వేల రూపాయల నగదు బహుమతిని కంసానిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ ప్రకటించినట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



మామిళ్లపల్లి ఆలయ ముఖద్వారం



లక్ష్మినరసింహస్వామి గర్భగుడి



శ్రీ లక్ష్మి నరసింహస్వామి

# మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటన..

**- మాచారంలో సీఎల్ఆర్ చలివేంద్రం ప్రారంభం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 20, ప్రభాతవార్త :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి బుధవారం జడ్చర్ల నియోవజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. జడ్చర్ల మండల పరిధిలోని మాచారంలలో మాజీ డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి ఆధ్వర్యంలో సీఎల్ఆర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఈ సారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కోడ్గల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త నయూంను పరామర్శించారు. అనంతరం అటు నుంచి పెద్ద ఆదిరాల గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన వెంటన జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, యువజన సంఘం అధ్యక్షుడు వీరేశ్, రైతుబంధు సమితి కొంగలి జంగయ్య, నాయకులు నాగిరెడ్డి, శ్రీకాంత్, ఇమ్ము, నవీన్‌రెడ్డి, మతిన్, మాచారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో భేటి**



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో లక్ష్మారెడ్డి

ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా అధినేత ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ప్రవీణ్‌కుమార్ గెలుపుకోసం ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్త శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, అమలు చేసిన పథకాలను కొనసాగించడానికి కూడా కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదనే విషయాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంగన్వాడీ టీచర్ను ఆదుకోవాలి..



డబ్ల్యూ ఓ అధికారి లక్ష్మీ బాయి కి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు

**వనపర్తి టౌన్, మార్చి 20, ప్రభాత వార్త :** వనపర్తి జిల్లా పానగల్ మండలం అన్నారం సెక్టార్ శాగాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ అల్లివేల మంగళవారం రోజు పోషణ పక్వాడ్ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంలో బైక్ పై నుంచి కిందపడి గాయపడిన అంగన్వాడి టీచర్ను హైదరాబాద్ గచ్చిబౌలి ఎఐజి హస్పిటల్లో చికిత్స పొందుతావుంది. సిడిపిఒ అధికారులు ఆన్లైన్ ఫ్యామిలి సర్వే చేయమని ఒత్తిడి చేయడం వల్ల పోషణ పక్వాడ్ కార్యక్రమానికి హాజరుకావాలని ఇబ్బందికి గురిచేయడం వల్ల అన్నారం సెక్టర్లు నిర్వహిస్తున్న పోషణ కారయక్రమంకి హజరవుతున్నా సందర్భంలో అలివేల ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన గాయం అయింది. అలివేల కుటుంబాన్ని ఆదుకోవాలని అంగన్వాడి ఉద్యోగుల పై అధికారుల వేదింపులు ఆపాలని కోరుతూ ప్రభుత్వ పరంగా అలివేల కుటుంబాన్నిఆదుకోవాలని డి డబ్ల్యుఓ లక్ష్మిబాయిని సిఐఐయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు , పుట్ట ఆంజనేయులు. సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి సూర్యవంశం రాము తెలంగాణ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ ,కోశాదికారి రాధా, ఉపాధ్యక్షురాలు కవిత, జిల్లా నాయకురాలు జ్యోతి శారద ,గోవిందమ్మ , సుగుణ బాయ్ సుమతి అలివేల,వెంకటేశ్వరమ్మ ,నిర్మల,రాధా, కృష్ణవేణి, వివిధ గ్రామాల అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి...

**- గ్రామాల్లో పారిశుధ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు**



మాట్లాడుతున్న ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు

**కల్వకుర్తి, మార్చి 20 ప్రభాతవార్త:** గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన ఉందని, అధికారులు గ్రామీణ ప్రజల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బుధవారం కల్వకుర్తి మండల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాల్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పారిశుధ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.వెంకట్రాములు, ఎంపీఈఓ దేవేందర్, ట్రాన్స్‌ఏఈ శ్రీనివాసులు, ఎంఈఓ బాసునాయక్, ఏఓ శ్రీలత, ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలి...

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు**



సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 20 ప్రభాతవార్త:** ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు అన్నారు. బుధవారం జిల్లాలో సమీకృత కలెక్టరేట్ భవన్ లోని సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.2020-2021, 2021-2022 సం॥లకు గాను ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పగించాలని ఆదేశించారు. 2023-24 సంబంధించి సీఎంఆర్ బియ్యాన్ని 30 ఏప్రిల్ 2024లోగా ప్రభుత్వానికి అప్పగించాలని, లేని యెడల రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లందరు తక్షణమే స్పందించి సీఎంఆర్ బియ్యాన్ని అప్పగించాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి, జిల్లా మేనేజర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, రైస్ మిల్లర్స్ యజమానులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# 34వ రోజు కొనసాగుతున్న దీక్ష ..



34వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి మార్చి 20 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 34 రోజులు నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 34 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. మంది నెలలు గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు కొత్త గ్రామంలో ఇండ్లస్థలాలు ఇవ్వడం లేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్‌రెడ్డి అన్నారు. ఒకటోకెన్ నెంబర్ ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలో జమచేయలేదని అన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు.

## మల్లురవికి ఘనస్వాగతం పలికిన నాయకులు..



**వెల్దండ,మార్చి20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవిని ఏఐసీసీ ప్రకటించిన సందర్భంగా ఢిల్లీ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానశ్రాయానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళపల్లి శేఖర్‌లు మల్లురవికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో నిరుపేదల ప్రజల సంక్షేమం, అభివృద్ధికై నిరంతరం శ్రమించిన పేదల మనిషి మల్లురవిని ప్రజలు ఆశీర్వదించి అఖండమెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో నాయకులు పుల్లయ్య, ఎర్ర శ్రీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్,శేఖర్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి..

**చాయ్ దునియా షాపును ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**



**ఇటిక్యాల,మార్చి 20 ప్రభాతవార్త :** వ్యాపార రంగంలో రాణించి ఉన్న స్థాయికి ఎదగాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం మండలపరిధిలోని ఎర్రవల్లిచౌరస్తాలో పవన్‌కుమార్‌రెడ్డి యజమాని ఏర్పాటుచేసిన ఛాయ్‌దునియా షాపును ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతులమీదుగా ప్రారంభించారు.కార్యక్రమంలో జడ్పీటిసి హనుమంతురెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు శ్రీధర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి,కిశోర్,రఘురెడ్డి,ధర్మారెడ్డి,రాగన్న పాల్గొన్నారు.


## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**మక్తల్,మార్చి20 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్ గ్రామంలో ఇంటర్మీడియట్ ప్రథమ వార్షికోత్సవ సమావేశం ఉచిత వైద్య శిబిరం మిత్రుడు శ్రీ కృష్ణమూర్తి కిరణ్ డయాగ్నోస్టిక్ సెంటర్ హైదరాబాద్ వారి సహాయ సహకారాలతో ఎం.జయనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంతన్‌గోడు గ్రామంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, దాదాపు 200ల మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి క్యాంపు ఛైర్మన్‌గా కృష్ణయ్యగౌడ్ వ్యవహరించారు. కార్యక్రమంలో మిత్రులు రాజుల ఆశిరెడ్డి, అశోక్‌గౌడ్, మారుతిగౌడ్, బిజ్వార్ వెంకటరామారెడ్డి, రామ్‌గోపాల్, తిరుమలరావు,ఆర్ఎంపిడాక్టర్లు,మిత్రులు చక్రధర్,హనుమంతరెడ్డి, మగ్బుల్ హుస్సేన్, వెంకటేష్‌గౌడ్, లక్ష్మిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను అందరూ పాటించాలి..

**అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



**మక్తల్,మార్చి 20 ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలను ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు.ఎన్నికలకోడ్ ఉన్నందున నిబంధనలప్రకారం నడుచుకోవాలని తెలిపారు.ప్రచారం ఇతర అనుమతులకొరకు ముందస్తుగా తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్క రాజకీయపార్టీ ఎన్నికలను విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు.ఈసమావేశంలో తహసిల్దార్ సువర్ణరాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

